# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

***A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.***

*****************************************************************************************



*****************************************************************************************

దీపావళి - P.16 ; "రచనా పరిచయం - Oct 28, 1984. Details P.2 & P.5. Art show details P.9.

*****************************************************************************************

TFAS
C/O Dr. R.K. JONNADA
77 HILLCREST DRIVE
MORRISTOWN, N.J. 07960

FIRST CLASS




TO:

OCTOBER 1984.

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్యపత్రిక

## TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*

సంపుటి: 1 అక్టోబరు '84 సంచిక: 10



**Board of Trustees**
**1984 - 1986**

*President*
Dr. Rama K. Jonnada
(201) 267-1764

*Vice President*
Mrs. Bharathi Kondisetti
(201) 328-0759

*Secretary*
Mr. Rammohan Ammanamanchi
(201) 251-8326

*Treasurer*
Dr. Muralikrishna Akkapeddi
(201) 267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mrs. Vijaya Chalikonda
(201) 873-2420

*Educational*
Mr. Sankara Rao Polepalli
(201) 445-3279

*Literary*
Dr. K.V. Rao
(212) 886-4647

*Philanthrophic*
Dr. Raja Rao Bandaru
(201) 251-3945

*Social*
Mrs. Jagadamba Bangaru
(201) 780-2292



## The Telugu Fine Arts Society, Inc.

(A Not for Profit Corporation)

77 Hillcrest Avenue, Morristown, N.J. 07960


## తెలుగు కళాసమితి

వార్తలు

1. రాబోవు కార్యక్రమములు: నవంబరు 3, 1984 – దీపావళి.
సంక్రాంతి – జనవరి 12, 1985 – CONACKAMACK MIDDLE SCHOOL PISCATAWAY, తెలుగు సంస్కృతీ కేంద్రము వారి TELUGO CULTURAL CENTER ఆధ్వర్యంలో
ఉగాది – మార్చి 30, 1985 CONACKAMACK MIDDLE SCHOOL.
త్రిమూర్తి దినోత్సవము – ఫిబ్రవరి లేదా ఏప్రిల్‌లో – వసంతోత్సవము – మే నెలలో

2. డిసెంబరు 16, 1984న మహామహోపాధ్యాయ శ్రీ ఈమని శంకరశాస్త్రి గారి వీణావాద్య కచ్చేరి, శ్రీ ఎల్లా వేంకటేశ్వరరావు గారి మృదంగవను జరుపడానికి సన్నాహాలు జరుగుచున్నాయి. న్యూయార్కులో జరిగిన వారి కచ్చేరి అద్భుతము అని విన్నవారందరూ అన్నారు.

---

అక్టోబరు 28, 1984 కళాప్రపూర్ణ డా. బాలాంత్రపు రజనీకాంతరావు గారితో పరిచయం. మధ్యాహ్నం 3 గంటలకు St. John's Ukranian Church, So. Jefferson Rd. & Rt. 10. Whippany. (Rt 287 & Rt 10 East towards Whippany. After 1st light first Right into the parking lot of the church. On Rte 10 west jughandle left at Jefferson Rd and left into the parking lot. Come one and all.
శ్రీ రజని గారి accomplishments P.S.లో చదవండి.

---

గత నెల ముఖచిత్రం రామదేవాయమని ప్రచురింపబడ్డది. దీనిని రచించిన వారు శ్రీ కృష్ణ వేమూరి (Krishna Vemuri) తప్పు దొర్లినందుకు క్షంతవ్యులము.

---

ముఖచిత్రం: "మహాత్మా గాంధీ" (Birthday 10/2/84)
చిత్రకారుడు: చి. ప్రశాంత్ కొచ్చెర్లకోట.
On the Cover: Mahatma Gandhi
By: Prashant Kochelakota, Wanaque, N.J.

### విపరీత క్షమాపణ

ఒక రాజుగారు విదూషకుడిని 'క్షమాపణ, చేసిన తప్పు కన్నా విపరీతంగా వుండేలా ఏదైనా చెప్పమని' అడిగాడట. (APOLOGY IS MORE INSULTING THAN THE ORIGINAL SIN). దానికి ఆ విదూషకుడు రేపు చెప్తాను అన్నాడట. ఆ మర్నాడు రాజుగారు తోటలో వంగుని పూలమొక్కల్ని పరిశీలిస్తుండగా – విదూషకుడు రాజుగారి పృష్టభాగం మీద యాడ్చి తన్నాడు. దానికి రాజుగారు కోపంతో "ఏమిటీ వెధవపని" అన్నారట. "క్షమించండి మహాప్రభో! మీరనుకోలేదు. రాణీగారనుకున్నాను" అన్నాడట.

—— శ్రీపురాణం సుబ్రహ్మణ్యశర్మ గారు.



## THE OLYMPICS

Recently, in Los Angeles, the Olympic Games were conducted. Let's see how much you know about them. Here are 20 questions.

1. What is the number of the Olympic Games series that finished in Los Angeles?
2. Which other city in the USA conducted the Games?
3. When did the Modern Olympic Games start?
4. When was teh Olympic symbol, the five rings, first introduced?
5. What are the colors of the five rings in the olympic flag?
6. Did Australia ever conduct the Olympic Games?
7. Did India ever conduct the Olympic Games?
8. What year did the marathon race start?
9. In what years there were no Olympic Games?
10. When did women first compete in the Games?
11. Who won the highest number of awards in any one event and for what country?
12. When were the first winter Olympic Games held and where?
13. What is the difference between the Olympic record and the world record?
14. What is the motto of Olympics?
15. Who takes the Olympic oath and who administers it?
16. What is the "Olympic creed"?
17. Who was the only female gymnast to score 'ten outof ten'?
18. Which country recently used the Olympic flag in place of their country's flag in the March Past?
19. How many entries is each country allowed to have in any event?
20. What are the rules for the participating competitors?

.... For answers please see "Olympic Games" on P. 14 .

EVERY DAY IS A SALE DAY
EVERY DAY IS A SALE DAY
EVERY DAY IS A SALE DAY

BEST BUY IN TOWN

J.P. GENERAL GROCERS

86-15 ROOSEVELT AVE.
JACKSON HEIGHTS, N.Y. 11372
(212) 639-6300

*We carry a full range of Indian/Pakistani Groceries and spices. Patak's Pickles. Long Grain Rice. Toordal and many more items.*
*Mail Order accepted.*
*Rent Video Cassettes Dollar a day.*
*Fresh vegetables, records and audio cassettes are available.*

Ample Parking Available.
Open 7 Days 10.00 a.m. to 7.30 p.m.

0184S1284

EVERY DAY IS A SALE DAY

0184S 1284

## అమరవీరులకు
## సాష్టాంగ నమస్కారం!

చిట్లిన గాజుల్లోంచి చిందిన నెత్తుర్ని
  నా పెంపుడు పిల్లి ప్రేమగా
చప్పరిస్తోంది
ఎముకల్లోంచి తొంగిచూస్తూ
చిట్టెలుకలు నాలుకలు
చాస్తూ తిండికోసం దేబిరిస్తున్నాయి
కాంగో అడవుల్లోని పులులు
కాషాయాంబరాలు ధరించి
రాజధాని కణ్వాశ్రమంలో
తపసు చేసుకుంటున్నాయి
సత్తు గిన్నెల్లో వాగ్దానాల
పరమాన్నాన్ని జుర్రుతూ
జిహ్వ రుచి మార్చుకుంటోంది
ఎవడో నియంతల
పాదాలకు గండపెండేరం
వేయించి ఊరేగుతున్నాడు
ఇంకెవడో కళ్ళను పెరికేసి
తూకం వేస్తున్నాడు
తెగిన నుదుటి నరాల్ని
టెస్ట్‌ట్యూబ్‌లో వేసి
ఇంకెవడో పరీక్షలు చేస్తున్నాడు
గంగానది నీళ్ళను
చింకి బుట్టతో తోడుతూ
పుణ్యం అవశేషాల్ని కళేబరాల్లో
చూసుకుంటున్నాడు వేరొకడు
మరణ వాంఙ్మూలం
శవం మీది ఎర్రబట్ట!
పుటల్లోని అక్షరాలు పుంజాలు
తెంపుకుని విమర్శకుడికి
అందకుండా పారిపోతున్నాయి.
గెడ్డాల్లోని సాహిత్యజ్ఞానం
దురద పెడుతోంది.
మరణించిన గిరజాల
వాడిని మహాకవిని చేసే
ప్రయత్నంలో టక్కుల
బుడబుడక్కలవాడు
ఊరూరా తిరిగి ఆవేశాన్ని
చుట్టలు చుట్టుకుంటున్నాడు.
మహిళా ఎక్స్‌ప్రెస్ పట్టాల్ని
'దుండగులు' పీకేసారు.
పుర్రెలు ధరించినవాడు
రైలాగని స్టేషనికి
మాస్టరయాడు.
విధవాడపడుచులు మాత్రం
మూసీనది మురికి
నీళ్ళను కొంగుల్లో కట్టు
కుంటున్నారు.
పహరా హుషార్! పెద్దమ్మలారా
మీ అజ్ఞానపు మహాకావ్యానికి
మరుభూమి అకాడమీలో
ఆవిష్కరణ సభ
ఎత్తులు జల్లినవాడి
విత్తులు జ్ఞానపీఠంలో
మొలవలేదు అయ్యయ్యో
కనరే! తెలుగు జంగుపిల్లి
జంగమ శోకం వినరే!
అప్పివ్వనివాడు వడ్డీలు
వసూలు చేస్తున్నాడు.
మొండిగోడకు చరిత్ర
మసిబూసి వారం వారం
కక్కుకుంటున్నాడొకడు.
వృత్తాలు మింగినవాడు
వా‌క్యాల్ని విరుస్తూ
కాల్లేట్లో సగం మునిగి
అరుస్తున్నాడు.
ఆరువందల పేజీల
అజ్ఞానాన్ని వేరొకడు
కాకినాడ రేవులో
ఉతుకుతున్నాడు.
పుడకల్తో పోయే బుద్ధికి
అఖండుడొకడు పీఠికల
సమాధి చేస్తున్నాడు
విశాఖ రేవులో కథ కాల్జారింది
ఎత్తడానికి మనుషుల్లేరు
ప్లాట్‌ఫారమంతా కాళీ
అనూరుడు 'కావల'నే
బాణాలు సంధిస్తున్నాడు
ఏడుకొండలమీద నుండి
పడ్డవాడిని ఎవరో
గుంటూరు ఆస్పత్రిలో
చేర్చారు.
గాంధీకి ఊపిరి పోసిన
వాడికి గాడ్సే ప్రాణం!
చైనా తెలుపురంగు
ఆకాశం భారద్దేశం రోడ్ల
మీద ఆవేశంగా మారుతోంది
ఖబడ్దార్! సిరాల్లేని
కలాల్ని మెరుపు కత్తులుగా
చూపిస్తున్న సమకాలీన
'అమరవీరుల'కు నా
సాష్టాంగ నమస్కారం.

—దాట్ల నారాయణమూర్తిరాజు

కొత్త తెలుగు మాస్టారు పాఠం చెబుతున్నాడు. బోరుకొట్టి ఒక్కొక్కళ్ళు జారుకుంటున్నారు. చివరికి ఒక కుర్రాడు మాత్రం మిగిలాడు. మేష్టరు ఆ కుర్రాణ్ణి మెచ్చుకొని "నువ్వు తప్పకుండా మినిష్టరు వవుతావు...." అన్నాడు.

"నేనూ పోదునుగాని .... మీ చేతిలో పుస్తకం నాది" అన్నాడు.

—రంగనాథ్, విజయవాడ

(కృతజ్ఞతలు : శ్రీ పల్లా౦ సుబ్రహ్మణ్యశర్మగారి)


# You have a friend



## FOR YOUR EVERY BANKING NEED

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

DEPOSIT ACCOUNTS
CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account
INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business
OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

## STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

WITH THE BEST COMPLIMENTS FROM:

V E N K A T A  S.  G O R T I

ATTORNEY AT LAW

349 East 149th Street

Suite 710

BRONX, NY 10451.

(212) 292-4403

01851284

# కళాప్రపూర్ణ డా. బాలాంత్రపు రజనీకాంతరావు గారు ("రజని")

గత 45 సంవత్సరములుగా ఆంధ్రదేశములో "రజని" పేరు సాహితీ సాహిత్య రంగములలో వినబడని చోటు లేదంటే అతిశయోక్తి కాదు. సుప్రసిద్ధ వేంకట పార్వతీశ్వర కవులలో కీ.శే. బాలాంత్రపు వేంకటరావు గారి పుత్రులు 'రజని'. తెలుగు, సంస్కృత భాషలలో పండితులు, కవులు. నాటకకర్తలు, ప్రయోక్తలు. సంగీతజ్ఞులు, గాయకులు. ఆకాశవాణి, దూరదర్శన్ విభాగాలలో Producer Emiritus. విజయవాడ, హైదరాబాదు బెంగళూరు కేంద్రములలో Station Director (AIR)గా పని చేశారు. కన్నడ భాషలో కూడా గేయములను వ్రాశారు. పెక్కు జాతీయ, అంతర్జాతీయ అవార్డులను పొందారు. తెలుగు గేయములలో ఆయన రచనలు తలమానికలు. శ్రీ సాలూరు రాజేశ్వరరావు గారి "చల్లగాలిలో యమునాతటిపై" శ్రీ 'రజని' గారి గేయమే. స్వతంత్ర భారతములో మొట్టమొదటిసారిగా ప్రసారమైన శ్రీమతి టంగుటూరి సూర్యకుమారి "మాదీ స్వతంత్రదేశం" ఆయన రచనయే. ఇవేగాక నలుబది సంవత్సరములుగా పేరెన్నికగన్న "శతపత్ర సుందరీ", "ఎవరు విన్నారెవరు కన్నారు", "ఓ, విభావరీ", "పసిడి మెఱుంగుల తళతళలు", "స్వైరిణి ఉన్నారు వన్న", "మ్రోయింపు జయభేరీ", "స్వతంత్ర భారత జననీ, నీకిదె నిలాంత నవనీరాజనము" మొదలగు గేయ రత్నములు ఆయన రచనలే. సినిమా సంగీతములో కూడా క్రొత్త ఒరవడి పెట్టిన "ఓహో పావురమా", "తపోధనా", "హాలాహలం - కనవాహో", "ఓ మలయ పవనమా", "ఊరేది, పేరేది ఓ కలువబాలా" మొదలైన పాటలు ఏనాటికీ చెరగనివి, తరగనివి.

గేయములు, పాటలే గాక ఆయన పెక్కు నృత్యనాటికలను కూడా రచించారు. అందులో పేర్కొనదగినవి: "చండీదాసు", "దివ్యజ్యోతి", "మేఘసందేశము", "విశ్వవీణ", "శాంతిపథం", "మూలస్తంభాలు", "ప్రణయ సేతువు". కూచిపూడి ఆర్ట్ అకాడెమి మద్రాసు వారు ప్రదర్శించిన "మేనకా విశ్వామిత్ర", "క్షీరసాగర మథనం", "విప్రనారాయణ" మొదలగు నృత్యనాటికలు కూడా ఆయన విరచితములే.

1953 లో తెలుగు భాషాసమితి "శతపత్రసుందరి" అను ఖండ కావ్యసంపుటికి, 1958లో రాష్ట్రస్థాయిలో "ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము" నకు బహుమతుల నిచ్చింది. 1961 లో కేంద్ర సాహిత్య సమితి కూడా ఈ చరిత్రమునకు బహుమతి నిచ్చింది. 1972లో రేడియో జపాన్ ద్వారా గోదావరి నది గురించి వ్రాసిన "కొండ నుంచి కడలి దాక" అను గేయ రూపకమునకు అంతర్జాతీయ బహుమతిని శ్రీ "రజని" గారు అందుకున్నారు. 1977లో ఆకాశవాణి జాతీయ బహుమతి "మేఘ సందేశము" అను సంగీత నాటకకు లభించింది.

ఆయన 1980 లో ఆంధ్ర విశ్వవిద్యాలయము వారు "కళాప్రపూర్ణ, Doctor of Letters బిరుదు ప్రసాదించారు. 1981లో మద్రాసు "మురళీ రవళి" ద్వారా డా. మంగళంపల్లి బాలమురళీ కృష్ణ గారు "నాద సుధార్ణవ" బిరుదుతో సత్కరించారు.

పై రచనలే గాక ఆయన ఇతర రచనలు "క్షేత్రయ్య" (ఇంగ్లీషు), ALONE WITH SPOUSE DIVINE (ENGLISH), "జేజీ మామయ్య పాటలు" (పిల్లల పాటలు).

తెలుగు సాహితీలతలో శతపత్ర ప్రభాత శ్రీ రజనిగారు నవంబరు 3,1984న జరుగు దీపావళి మహోత్సవములో తెలుగు సంగీత ప్రాభవమును గూర్చి ప్రసంగిస్తున్నారు. ఆయన మన మధ్యకు విచ్చేయుటం మన అదృష్టమే. అందరూ రాగలరని భావిస్తున్నాను.

——— కిడాంబి రఘునాథ్ ——

కార్యక్రమములు: అక్టోబరు 28, 1984 (P. 2.)
నవంబరు 3, 1984 (P. 16.)

## తెలుగు తల్లీ!

పసిడి మెఱుంగుల తళతళలు
పసిమి వెలుంగుల మిలమిలలు
గౌతమి కృష్ణల గలగలలు
గుడి జేగంటల గణగణలు

మెఱసి, మొరసి మించిన శుభసమయము తల్లీ!
తరళ యశోవతి! అనుపమితరాగవల్లీ!
నీవరసంతతి చేమోడ్పు లివె తెలుగుతల్లీ!

కవిపికముల సల్లాపములు
గాయక బర్హాళాపములు
లాస్యశిఖ విన్యాసములు
భాస్వత్పటహా నినాదములు

విరిసి, మ్రోగి, పఱచిన శుభసమయము తల్లీ!
సరళోక్తి మధురసవతీ! కోమలవల్లీ!
నీవరసంతతి చేమోడ్పు లివె తెలుగుతల్లీ!

హాలికజన కలహాసములు
శ్రామికజన మధుహాసములు
దాస్యవిముక్త నివాసములు
స్వతంత్ర ప్రభావికాసములు

ఒలసి, మెలసి, చెలగిన శుభసమయము తల్లీ!
చరణార్పిత కోటిత్రయహృత్సుమవల్లీ!
నీవరసంతతి చేమోడ్పు లివె తెలుగు తల్లీ!

. . . . . .

## ఆగమనము!

చల్లగాలిలో యమునాతటిపై
శ్యామసుందరుని మురళీ!
ఉల్లము కొల్లగొనే మధుగీతులు
మెల్లమెల్ల చెవి సోకు నవే!
తూలి రాలు వటపత్రమ్ములపయి
తేలి తేలి పడు నడుగు లవే!
పూలతీవ పొదరిండ్లు మాటుగా
పొంచి చూచు శిఖిపింఛ మదే!
తరువు తరువు కడ డాగి డాగి న
న్నరయు కన్నుగవ మురుపు లవే!
మురిసి మురిసి నా వెనుక దరిసి కను
మూయు చివురు కెంగేళు లివే!

. . . . . . .

## స్వాతంత్ర్యోత్సవ పుష్పాంజలి

మాదీ స్వతంత్ర దేశం
మాదీ స్వతంత్ర జాతి !
భరతదేశమే మా దేశం !
భారతీయులం మా ప్రజలం !!

వింధ్య హిమవత్ శ్రీ నీలాద్రుల
సంధ్యారుణిత నవాళులు మావి !
గంగా గోదావరీ సహ్యజా
తుంగతరంగితహృదయాల్ మావి !!

ఆలయమ్ముల శిల్పవిలాసం !
ఆరామమ్ముల కళాప్రకాశం !
మొగల్ సమాధుల రసదరహాసం !
మాకు నిత్యనూతనేతిహాసం !!

అహింసాపరమోధర్మః
సత్యం వద ధర్మం చర
ఆదిఋషుల వేదవాక్కులు
మా గాంధిగౌతముల సువాక్కులు !!
స్వతంత్రతా భ్రాతృత్వాలు
సమతా మా సదాశయాలు !
జననీ ! ఓ స్వతంత్ర దేవీ !
కొనుమా ! నీవాళులు మావి !!

# పేచీ

"ఠంగ్....ఠంగ్.మని గడియారం గంటలు కొడుతుంటే మగత నిద్ర లోంచి త్రుళ్ళిపడి కళ్ళు విప్పాను.

అప్పటికే సూర్యుడు బారెడు పొద్దుపొడి చాడు. కిటికీలోంచి సూది ఎండ గదిలో సగం మేర పడుతూంది.

వంటగదిలోంచి పాప ఆరున్నొక్క రాగం వినిపిస్తూంది.

అమ్మ దాన్ని సముదాయించటానికి తంటాలుపడుతోంది. నాకు రాత్రంతా కడుపులో నొప్పి చంపేసింది. నిద్రలేక తలంతా దిమ్ముగా ఉంది.

పాప ఏడుపుకి ఆ తల నొప్పి మరింత ఎక్కువైనట్లు అనిపించింది.

ఈ మధ్య రోజురోజుకి పాప పేచీలు, అల్లరి ఎక్కువ అయిపోతున్నాయ్.

దీని అదరగండానికి హద్దు లేకుండా పోతూంది.

ఐదేళ్ళకే ఇది ఇంత ముక్కోపిగా తయారయ్యింది కదా. ముందుముందు దీనితో ఎలా వేగాలో. దీన్ని ఎ · పెంచి పెద్ద చెయ్యాలో నాకు అర్థం కావటం లేదు తెల్లారి లేస్తూనే దేనికో ఒక దానికి పేచీ మొదలు పెడుతుంది. దాని గొంతెమ్మ కోరి కలకి అంతు వుండదు. ఏది కోరితే అది తక్షణం కొనియ్యాల్సిందే! లేకపోతే ఇల్లు పీకి పందిరి వేస్తుంది.

ఒకసారి "ఫ్రాక్ కావాలి" అంటుంది. ఇంకోసారి "మాక్సీ" అంటుంది. మరో సారి పట్టు పరికిణీ అంటుంది.

అదీగాకపోతే మూడు చక్రాల సైకిల్ అనో, గుర్రం అనో, 'కీ' ఇచ్చే బొమ్మ లనో. అవీ గాకపోతే బిస్కట్లు చాకలెట్లు బ్రెడ్, జాము .... ఇలా అది ఏం కావాలంటే అది తక్షణం అడిగిందే తడవుగా తెచ్చి ఇయ్యాల్సిందే

లేకపోతే ఆ రోజంతా తిండి మానేసి జడలు వేయించుకోకుండా కాళ్ళు చేతులూ నేలకి కొడుతూ రాగం మొదలు పెడుతుంది.

ఎంత నచ్చచెప్పినా వూరుకోదు. దాని పంతమే దానిది. కొట్టి కొట్టి ఆ దెబ్బలకి నా చెయ్యి విరగాల్సిందేగాని అది మాత్రం మాట వినదు. ఏడ్చి మొండిగా సాధిస్తుంది.

నిజానికి నేను దాన్ని పెద్దగా గారాబం చేసింది కూడా ఏమీ లేదు. అయినా ఇది ఎందుకిలా తయారయ్యిందో నాకు అర్థం కాదు.

పాప నా జీవితానికి ఆశాజ్యోతి

నిజానికి నేను ఒక విధంగా దాని కోసమే బ్రతుకుతున్నాను. అది నా పంచప్రాణాలు. పాప లేనిరోజు నా బ్రతుకుకు అర్థమే లేదు.

అందుకే సాధ్యమైనంత వరకు నా అవసరాలు అన్నీ వాయిదా వేసి పాప కోరికల్ని తీరుస్తూనే వున్నాను. పాప పెరిగి పెద్దదయి ఆనందంగా జీవించాలి. ఏ విషయంలోనూ "లోటు" అన్నది జరగకూడదు; ఇదే నా తాపత్రయం.

సరిగ్గా నాలుగు సంవత్సరాల క్రితం "ఆయన" నన్ను, పాపని వదిలేశారు.

పాప కడుపున పడ్డ కొద్ది రోజులకే దురదృష్టం నన్ను వరించింది.

ఆయనకి "రజిత" అనే అమ్మాయితో పరిచయం కలిగింది. అనతికాలంలోనే అది విడదీయ్యరాని బంధంగా మారింది

ఆ అమ్మాయి చాలా అందగత్తె. చదువుకుని ఉద్యోగం చేస్తూంది.

మావారు చాలా అందంగా వుండేవారు.

ఆ అమ్మాయి ఏం చెప్పిందో మావార్ని ఎలా వశం చేసుకుందో నాకు తెలియదు.

పాప పుట్టిన రెండు నెల్లకి ఆయన నాకు "డైవోర్స్" చేశారు.

అన్నెం పున్నెం ఎరగని నాపై అభాండాలు వేశారు-నా ప్రవర్తన మంచిది కాదట. పాప నాకూ ఆయనకి పుట్టిన బిడ్డ కాదట!

ఆయన కేవలం నన్ను ఒదుల్చుకోవటానికే అంతటి అభియోగం మోపారు. విడాకులు ఇచ్చారు.

కాళ్ళు పట్టుకున్నాను.

కన్నీటితో ఆయన పాదాలు అభిషేకం చేశాను.

నన్ను, పాపను అన్యాయం చెయ్యొద్దని వేడుకున్నాను.

కాని ఆయన కరగలేదు.

శిలా విగ్రహంలా నా మాటలు విన్నారు.

"నీమీద నా అనురాగం చచ్చిపోయింది" అన్నారు.

అంతే!

సరిగ్గా నాల్గు సంవత్సరాల క్రితం చట్ట రీత్యా ఇద్దరం విడిపోయాము.

వృద్ధురాలైన మా అమ్మ తప్పించి నాకంటూ ఎవ్వరూ లేరు-ఏగాణి ఆస్థి లేదు. కాని ఒడిలో బిడ్డ!

ఆ తర్వాత నేను ఎన్ని కష్టాలు పడ్డానో, ఎన్ని అవమానాలు సహించానో, ఎంత హీనంగా బ్రతికానో ఆ భగవంతుడికి తెల్సు.

ఆఖరికి ఒక ప్రైవేట్ కంపెనీలో చిన్న ఉద్యోగం సంపాదించుకున్నాను. ఇప్పుడు అదే నా జీవనాధారం.

తోడు నీడగా అమ్మ నాతోపాటే వుంటోంది. ఏదో ఇంత వండిపెడుతుంది. పాపకి ఐదేళ్ళు వచ్చాయి.

ఈమధ్య నా ఆరోగ్యం దెబ్బతింది. తరచూ కడుపునొప్పి వస్తూంది. ఆ నొప్పి నన్ను చంపేస్తూంది ఉద్యోగం చేసే శక్తి కూడా నాలో రోజురోజుకి అణగారి పోతోంది.

'దురదృష్టవశాత్తు నేనుగాని చచ్చిపోతే అమ్మ పాపల గతి ఏమిటీ?'

తల్చుకొంటేనే భయం వేస్తుంది.

నెమ్మదిగా మంచం దిగి వంటగదివైపు వచ్చాను. "నా మాట విను తల్లి. మా మంజు బంగారుబొమ్మ. అల్లరి చెయ్యదు-చక్కగా స్కూలుకి వెళుతుంది." అమ్మ దాన్ని గెడ్డం పట్టుకొని బుజ్జగిస్తూంది.

పాప జుట్టంతా విరబోసుకుంది.

ఏడ్చి ఏడ్చి దాని పెద్ద కళ్ళు ఎర్రగా అయ్యాయి. దాని లేత గులాబి చెక్కిళ్లు కన్నీటితో నానిపొయ్యాయి.

వుండి వుండి "ఏక్.... ఏక్...." అని సన్నగా వెక్కిళ్లు పెడుతూంది.

కాళ్ళతోటి చేతుల్తోటి అందిన సామాను తన్ని పారేస్తూంది నన్ను చూస్తూనే దాని ఏడుపు ఎక్కువయింది.

"అమ్మా! మళ్ళీ ఎందుకే దీని పేచీ" నీరసంగా గడపలో కూర్చున్నాను.

అమ్మ చప్పున మొహం తిప్పుకుంది.

"ఏమో! దాన్నే అడుగు" అంది చాల ముభావంగా.

"మంజూ! ఇలారా! చిన్న పిల్లిలా అస్తమానం అలా ఏడుస్తారా చెప్పు? చూడు అమ్మమ్మకి కూడా నీమీద కోపం వచ్చింది. అసలెందుకు పేచీ! నీకేం కావాలి చెప్పు?"

"..................."

"కొత్తబట్టలు కావాలా?"

"ఊహుఁ............" పాప సన్నగా రాగం తీస్తూనే తల అడ్డంగా తిప్పింది.

"పోనీ.... తింటానికి బిస్కట్లు, కేకు కావాలా."

"ఊహుఁ...."

"ఆఁ.... లక్కపిడతలు కావాలా?"

"ఊహు...."

"మరేం కావాలి చెప్పు?"

పాప పెద్ద కళ్ళతో వాడిగా మా అమ్మకేసి చూసి మళ్ళీ నా కేసి చూసింది.

అది దారికి వస్తూంది. అందుకే ఓర్పు తెచ్చుకున్నాను.

"మరేం కావాలమ్మా?"

"................"

"ఓహో.... డాక్టరుగారమ్మాయి శాంతి కొనుకొన్నలాంటి డ్యాన్సింగ్ డాల్ కావాలని కదా నిన్న అడిగావ్...అంతేనా?"

పాప బుంగ మూతి పెట్టింది.

"ఊహు....అది కూడా ఏం కాదు"

"ఆఁ....మరేం కావాలి?చెప్పు...."ఎంత ఓపిక తెచ్చుకున్నా నా గొంతులో విసుగు వినిపిస్తోంది.

పాప గౌనుతో కళ్ళు తుడుచుకుంది. నుదుటిమీద వాలుతున్న జుట్టు ముని వ్రేళ్ళతో పైకి తోసుకుని రెండు నిమిషాల సేపు రెప్ప వెయ్యకుండ దాని విశాలమైన కళ్ళతో వాలుగా నాకేసి చూసింది.

నాలో సహనం నశిస్తూంది.

కాని అలాంటి సమయాల్లో కొట్టినా తిట్టినా అది మరీ రెచ్చిపోతుంది.

అందుకే శాంతంగా లాలనగా అడిగాను.

"పాపా! నాకసలే ఒంట్లో బాగుండలేదు. ఓ ప్రక్క ఆఫీసుకి టైం అవుతోంది. నన్ను విసిగించక తొందరగా చెప్పు తల్లీ నీకేం కావాలి?"

"............"

"మంచి రిబ్బన్లు కావాలా?"

"ఊహు....అది కాదు మమ్మీ"

"మరి!?"

"నాకు....ఊ......... నాకు మా నాన్న కావాలి! ఇప్పుడే కావాలి."

"..............................!?"

"వాళ్ళ శాంతికి, లల్లికి, మధుమతికి, జ్యోతికి అందరికి....అందరికి చక్కగా నాన్నలున్నారు. నాకే ఎందుకు లేరూ? వాళ్ళంతా నన్నెక్కిరిస్తున్నారు. నాకు నాన్న కావాలి. ఇప్పుడే కావాలి. ఇంకేంఅక్కర్లేదు. నాకునాన్నే కావాలి...."

పాప పెద్ద గొంతుతో ఏడుస్తూంది. నా గొంతు ఎడారిపోయింది. నేను అవాక్కుగా అయిపోయాను. శిలావిగ్రహంలా నిల్చున్న ఐదు సంవత్సరాల క్రితంనాటి ఆయనరూపమే నాకళ్ళముందు మెదుల్తూంది.

ఇప్పుడు పాపతోపాటు నేనూ ఏడుస్తున్నాను!

—కాకాని కమల

— ౦ —

## గ్రహచారం

సైన్సు నవలలు మీరు చాలా చదివే వుంటారు. అందులో ఒక చమత్కారం వుంది మీరు గ్రహించారో లేదోగాని. అందులో తారసపడు ఇతర గ్రహాల్లో వాళ్ళు మన కంటె తెలివైన వాళ్ళుగానూ, అంద విహీనులుగానూ వుంటారు.

For your dining pleasure

Visit

VEENA

INDIA RESTAURANT

(212) 672-0100

VEGETARIAN & NON-VEGETARIAN CUISINE

VEENA THALI ...ONLY $4.95

75-14 BROADWAY, ELMHURST
QUEENS, NEW YORK 11373

closed on mondays

(212) 672-0100

02845 0185

## దీపావళి

దీపావళి చాలా ఆనంద దాయకమైన పండుగ. దీనిని దేశమంతా జరుపుతారు. ఇది దక్షిణ భారతంలో మూడునాళ్ళ పండుగ—ఆశ్వీజ బహుళ చతుర్దశి. అమావాస్య. కార్తిక శుద్ధ పాడ్యమి. మొదటి దినం నరక చతుర్దశి. రెండవనాడు దీపావళి అమావాస్య. మూడవనాడు బలి పాడ్యమి.ఉత్తర భారతంలో ఐదు నాళ్ళ పండుగ-ధనత్రయోదశి. నరకచతుర్దశి. దీపావళి అమావాస్య. బలిపాడ్యమి. యమద్వితీయ.

ఈ పండుగ జరిపే పద్ధతి వ్రతగ్రంథాలు ఇలా తెలిపాయి: త్రయోదశినాడు అపమృత్యు నివారణార్థం దీపాలు పెట్టాలి. దీనిని యమ దీపమంటాము. చతుర్దశి తెల్లవారుజామున నరకాల-రౌరవాది నరకాల-భయం తొలగడానికి అభ్యంగనస్నానం చెయ్యాలి. సాయంకాలం దేవాలయాలలోను. మఠాలలోను దీపాలు వెలిగించాలి. అమావస్యనాడు మర్రి. మామిడి. అత్తి. జువ్వి నేరెడు చెట్ల పట్టలు నీటిలోవేసి నానబెట్టి. ఆనీటితో స్నానం చేయాలి. ప్రదోషకాలంలో దీపదానంచేసి. ఉల్కలను (కొరువులను) తిప్పాలి. పిదప అలక్ష్మీనివారణార్థం లక్ష్మీపూజచేయాలి. అంతటా దీపాలు వెలిగించాలి. అలక్ష్మిని తవ్వేటలు. చేటలు వాయిస్తూ తరుమాలి. పాడ్యమినాడు బలి చక్రవర్తి పూజచేయాలి. ఆనాటి ఉదయం జూదమాడాలి. యమద్వితీయనాడు చెల్లెలిఇంట భోజనం చేయాలి.

ధర్మశాస్త్ర గ్రంథాలలో ఇలావున్నా. దీపావళి పండుగతో తర్వాతతర్వాత చాలా గాథలు ముడిపడ్డాయి. (1) నరకాసురగాథ. కృష్ణుడు సత్యభామ సహితుడై నరక చతుర్దశినాడు నరకాసురుణ్ణి చంపాడు గనుక ఈ పండుగ జరుపుకొంటున్నారని ఈ గాథ సారాంశం. (2) బలి చక్రవర్తిగాథ. విష్ణువు త్రివిక్రముడై బలి చక్రవర్తిని మూడడుగులతో పాతాళానికి అణచివేశాడు గనుక ఈ ఉత్సవం జరుపుకొంటున్నాము. (3) రామభరత సమాగమం. రాముడు రావణవధానంతరం లంకనుండి బయలుదేరి ఈ చతుర్దశి నాడు కలుసుకొన్నాడు గనుక ఈ వుత్సవం భరత్ మిలాప్ పేర జరుగుతున్నది. (4) జైనమత ప్రవర్తకుడైన మహావీరుడు అమావాస్యనాడు నిర్యాణం చెందాడు గనుక ఈ ఉత్సవం ఆచరణలోకి వచ్చింది. (5) విక్రమార్క చక్రవర్తి కార్తిక పాడ్యమినాడు పట్టాభిషేకం చేసుకొన్నాడు గనుక ఇది గొప్ప పండుగ.

ఈ కథలన్నీ తర్వాత చేరినట్టు కనిపిస్తున్నది. నరకనివారణార్థ స్నానం చేసి. దీపదానం చేసి. నరకంలో వున్న పితరులకు దారి చూపడానికి ఉల్కలు తిప్పి అంతటా దీపాలు పెట్టాలి-అనడమే ముఖ్యమని తోస్తుంది.

దీనిలో జ్యోతిశ్శాస్త్ర రహస్య మొకటి ముడిపడి వుంది. నరక చతుర్దశినాడు తులరాశి తూర్పు క్షితిజం మీద ఉదయిస్తుంది. మేషరాశి పశ్చిమ క్షితిజం మీద అస్తమించ బోతుంది. మేషరాశి కుజరాశి. నరకుడు భూమి పుత్రుడు. ఆ దినాలలో మేషరాశి సూర్యాస్తమయ సమయంలో ఉదయిస్తుంది. అది అస్తమించే వరకు చీకటే. మేషరాశిపై సూర్యుడుంటాడు. ఈ సూర్యుడే కృష్ణుడు. చంద్రుడు సత్యభామ. సూర్యుడు చంద్రునితోపాటు మేషరాశిపై యుద్ధానికి వెళ్ళుతున్నట్టు కనిపిస్తుంది. మేషరాశి పడిపోగానే. కన్యారాశిపై వస్తుంది. దీనిని పురాణ కథతో కలిపారు.

— శ్రీ తిరుమల రామచంద్ర

"ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనము సంచిక (డిట్రాయిట్, మిచిగన్) 1979 నుండి.
పునర్ముద్రితము — ధన్యవాదములతో
—సం.)

DEEPAVALI: This festival of lights is celebrated throughout India with pomp and joy. This usually falls in the months of October-November, a few days after Yom Kippur. In the Southern part of India this festival is usually celebrated for three days. The first day is Naraka Chaturdasi. In the early morning hours the whole family gets up, decorates the house with multitude of lights, fire a number of varieties of fire crackers, take head baths, wear new clothes and enjoy good food. In the mythology it is said that on this day God Krishna along with His escort, Sathyabhama killed the demon king Narakasura and brought peace to the earth. So, we celebrate the death of evil and the victory of good on a grand scale. The festival continues on the second day which is a new moon day. On this day too, the candles are lit and the fire crackers are fired (whatever left over from the previous day). The meaning of this is that the darkness is removed and the bad evils ( and the witches too) are scared away by the fiery noises of the fire crackers. This is similar to Halloween day. On the third day, which is of lesser significance, we worship Bali emperor. Bali was again a demon emperor but a good one. When he occupied the whole of universe with the boons given to him by Lord Siva, Lord Vishnu pushes him into Pathala, the world beneath the earth. Merchant community in India start their new year day on this day. Schools are closed on these days. When I was in the teens, all of us used to buy lots of fire crackers at least fifteen days before the festival, dry them in the sun everyday so that they would light fast and easy on the festival day and eagerly wait for the day. Decorating the houses with lights was another fun we had just like during christmas time here. Deepavali day is a day to remember and to have fun. Let us all join together and celebrate Deepavali on November 3, 1984.

... Kidambi Raghunathan............

సిరిసంపదలు స్నేహితులను సృష్టిస్తాయి. WEALTH CREATES FRIENDS
దారిద్ర్యం స్నేహితులను పరీక్షిస్తుంది. POVERTY TESTS FRIENDS.

For Your Legal Needs in the Tri-State Area

**RADHIKA S. NAGUBANDI**
**ATTORNEY AT LAW**

49 Maple Avenue, New City, NY 10956

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Laws, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914) 634-4004 (evenings)**

01845:1284

KNOW THY ROOTS

## 6. KRISHNA DISTRICT

Area: 8,734 sq.km.; Population: 3,041,949
Location: $15^{o}43'$-$17^{o}10'$ Longitude; $80^{o}$-$81^{o}3'$ Latitude.
Rivers: Krishna and tributaries: Munneru, Thammileru and Budameru.
Temp: Very hot during summer.
Rainfall: 957 mm.
Literacy: Junior Colleges-Boys,10; Girls,1; Private, Boys 14, Girls,2; Degree Colleges-Government 3; Private, Boys 23, Girls 4.
Towns & Population: Vijayawada,400,598; Patamata,41,184; Kanuru,9,560; Gunadala,28,291; Ramavarappadu,5,375; Machilipatnam,138,525; Gudivada,80,189; Nuziveedu,32,040; Jaggayyapeta,26,661; Pedana,25,152; Vuyyuru,23,366; Nandigama,22,723; Tiruvuru,20,039; Kaikaluru, 13,221; Kondapalli,12,870; Gannavaram,12,486; Challapalli,11,717; Kankipadu,10,026; Avanigadda,19,069.
Power: 235,803Kw. Hospitals: Hospitals,13, Special Hospitals,3; Primary Health Centers, 22; Dispensaries,3; Indian Medicine,1 Hospital, dispensaries,129; Unani,5; Homeopathy, Hospital 1, Dispensaries, 13.
Industries: Small Scale,1982, Heavy to Medium, 14. Capital: 20,00,00,000 Rupees
Food Production: 1,662,000 Tons
Specialities: Kalankari prints, Kondapalli Toys, Kuchipudi Dance, KCP Sugar Mill at Vuyyuru, Vijayawada Diary; 250,000 liters of milk collection per day.

....

## 7. KHAMMAM DISTRICT

Area: 15,866 sq.km.; Population: 1,744,966
Location: $16^{o}45'$-$18^{o}35'$ Longitude; $79^{o}47'$-$80^{o}47'$ Latitude.
Rivers: Godavari and its tributaries-Sabari, Kinnerasani. Krishna's tributaries-Muneru, Akheru, Paleru, Paira.
Rainfall: 1018 mm.
Literacy: Junior Colleges,16, Private: Boys, 4, Girls,2; Degree Colleges, Govt. Boys,4, Girls,1; Private, Boys,3, Girls 1.
Towns & Population: Khammam,98,601; Kothagudem,96,323; Palvancha,38,778; Yellendu,27,571; Madhira,11,403; Bhadrachalam,16,717.
Power: 113,501 Kw. Health: Hospitals,17, Special Hosp. 1, dispensaries 8; Primary Health Centers 15; Indian Medicine 26; Unan Unani 3; Homeopathy 3.
Industries: Small Scale 901, Heavy-Medium 8.
Capital: 99,00,00,000 Rupees. Food Production: 293,000 tons. SPECIALITIES: Paper mills, Coal mines, Sponge Iron production at Palvancha, Ramadas's Rama's temple at Bhadrachalam.

FROM ఆంధ్రప్రదేశ్ వార్షిక దర్శిని)


®

KELLY'S VIDEO STOP INC.

Wholesale Electronics & Video Movies

76-10 Roosevelt Ave.
Jackson Heights, N.Y. 11372
Telex: 961533
Kelly's Video NYK

565-2230
565-2118



GREETINGS
FOR
THE TELUGU FINE ARTS SOCIETY
from

G O M A   C H A N D R A

TRAVEL AGENT

Please contact me for all your domestic and international travel needs for excellent, courteous and efficient services at BARGAIN PRICES.

Telephone:

(212) 725-2496    11 A.M. - 5 P.M.

(212) 478-9208    7 A.M. - 9 A.M.

012451284






**SAVE TAXES**

CONSULT

**DAMA VENKAIAH**

FOR

- Tax Planning
- Accounting Services
- Tax Preparation
- Audit Representation
- IRA/KEOGH Plans
- Personal Financial Planning
- Deferred Annuities
- Tax Advantaged Investments
- Income Splitting Devices
- Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

**(212) 762-7173**

01945 1284

TELUGU FINE ARTS SOCIETY, INC.
ARTS EXHIBITION
NOV. 3, 1984



INTERESTED PEOPLE ARE REQUESTED TO SUBMIT SKETCHES, PAINTINGS, DOLLS, PHOTOGRAPHS, EMBROIDERY, SCULPTURE AND ANY OTHER ART ITEMS FOR THE EHIBITION.

EHIBITS WILL BE JUDGED BY A PANEL WHOSE DECISION WILL BE FINAL.

"TELUGU FINE ARTS SOCIETY, INC" WILL RETAIN THE RIGHT TO USE INTERESTING SKETCHES FOR PUBLICATION AFTER WHICH THEY WILL BE RETURNED TO THE ARTISTS.

ENTRIES MAY BE SUBMITTED BEFORE NOV 3, TO EITHER KRISHNA VEMURI, DR. K. V. RAO, DR. K. RAGHUNATH, MR. D. VENKIAH.
ALTHOUGH ENTRIES ARE SOLICITED BEFORE NOV 3, THEY CAN ALSO BE SUBMITTED ON THE DAY OF THE EVENT IN CASE OF INCONVENIENCE.

PLEASE ATTACH THE DULY FILLED FORM AT THE BOTTOM WITH YOUR ENTRIES.

Name : Mr/Ms.............................................................
(First) (Last)

Address : .........................................................
.........................................................

Telephone No : ( ); .................. (residence only)

Circle Type of Entry : Batik/Water Color/Oil/Crayon/Acrylic/ Paintings Sculpture/Dolls/Embroidery/Photographs/Glass Stain/others.

Total No of Entries : .............

Please Check Your Age Group :
( ) : Under 12 Years.
( ) : Between 12 - 21 Years
( ) : Above 21 Years.

Are You a Current Member of Telugu Fine Arts Society ? Yes/No.
If No, would you like to be a member and enjoy the fine artistic & cultural activities of the Society. Yes/No.

# మగపశువు — విజయ బక్ష్

**వర్షం బాగా పడుతున్నది. సాయంత్రం అయిదు గంటలేఅయినా టైమ్ ఏ ఏడుగంటలయిందో అనిపించేలా ఉన్నది. వర్షం అంతకింతకు హెచ్చే జాడలేకాని తగ్గేసూచనలేవీ కనిపించటంలేదు.**

అప్పటికే సుమారుగా రెండున్నర గంటల నుంచి బస్ కోసం ఎదురు చూస్తూ కూర్చున్నారెందరో ప్రయాణీకులు అదొక చిన్న పల్లెటూరు. కనీసం ఒక బస్ షెల్టరయినా లేదు. అక్కడే ఉన్న ఆ చిన్న పాకలో దాదాపు ఓ ఇరవై అయిదు మంది ప్రయాణీకులు పడిగాపులు కాస్తున్నారు.

వాళ్ళలో పార్వతి, ఆమె భర్త సుబ్బారావు కూడ వున్నారు. వారు బస్ కోసం ఎదురు చూచి చూచి విసిగి వేసారి పోయినట్లు వారి ముఖాలను చూడగానే ఎవరైనా చెప్పవచ్చు. పార్వతి వట్టి మనిషి కూడ కాదు. ఐదు నెలల గర్భిణి. మనిషి చాల నీరసంగా ఉన్నట్లున్నది. ఆమె అలా ఎప్పటి నుంచో నిలబడి ఉన్నది. సుబ్బారావు మాత్రం అక్కడ ఉన్న ఒకే ఒక బెంచీ మీద మిగిలిన ప్రయాణీకులతో కూర్చుని ఉన్నాడు. అతనికి తన భార్య పార్వతి లేవలేని మనిషని ఆమెను కూర్చోబెట్టాలన్న స్పృహ కూడ లేదు. తనేమిటో తనగొడవ ఏమిటో. చాల మంది మగవాళ్ళు అంతే. ప్రయాణంలో ముందుతమసౌఖ్యమే చూచుకుంటారు.

పార్వతికి కాళ్ళు విపరీతంగా పీకుతున్నాయి. కండ్లు తిరుగుతున్నాయి. అయినా సుబ్బారావు ఆమెకేసి చూడటం లేదు. పార్వతి గర్భిణీతో ఉన్నదని ఆమె తల్లిదండ్రులు పుట్టింటికి తీసుకువచ్చారు. కాని సుబ్బారావు కొన్నాళ్ళుపార్వతిఇంట్లో లేకపోతే ఎలా ఉంటుందో. ఎంత పని తన తల్లి నెత్తిన పడిందో అర్థంచేసుకొని పార్వతిని పుట్టింటినింటి నుంచి తీసుకువెళ్ళటానికి వచ్చాడు. పార్వతి తల్లిదండ్రులకు అతను అర్ధంతరంగ అలా పిల్లని తీసుకు ..ళ్ళటం ఇష్టంలేకపోయింది. అందునా వర్షంలో- సాయంత్రం పూట. ఆ టైమ్‌కి వున్నది ఒకే ఒక బస్సు. పైగా ఊరుపెద్దది కావటం వల్ల సినిమాలకని. సరుకులకని వచ్చే జనం తిరిగి ఇండ్లకు వెళ్ళటానికి ఆ బస్సే ఎక్కుతారు పార్వతి వాళ్ళ ఊరు వచ్చేసరికే ఆ బస్సు నిండిపోయి నిండు గర్భిణీలా నడవటం-ఆగటంగా వస్తుంది. ఎవరెంత చెప్పిన సుబ్బారావు వినలేదు. "లేదండీ! ఇవాళే. ఈ బస్సుకే తీసుకువెళ్ళాలి" అన్నాడు ఖచ్చితంగా.

పార్వతి తల్లి దండ్రు లింక ఏమనలేకపోయారు. దానికీ కారణం వున్నది. పార్వతికి సుబ్బారావుతో పెండ్లయి మూడేండ్లు అయినా కడుపు కాలేదని అత్త ఆడబిడ్డలు చిందులు తొక్కారు. గొడ్రాలు అన్నారు. "మా వాడి కింకో పెండ్లి చేస్తే బాగుండు"నన్నారు ఈ అన్ని విషయాలు విన్న పార్వతి తల్లిదండ్రులు నిజంగా అన్నింత పనీ చేస్తారేమోనని భయపడ్డారు. పార్వతి తండ్రికి ఇటీవలి పేపర్లలో వార్తలు మరీ భయమనిపించసాగాయి. అందుకే సుబ్బారావు తీసుకువెళ్తానంటే "అతను ఆవిడ్ని వదలి ఉండలేకపోతున్నాడేమో పంపండి" అని తెలిసిన నలుగురూ అంటుంటే పంపారు.

మరి కొంతసేపటికి అందరూ ఎదురు చూస్తూన్న బసి రానే వచ్చింది. అప్పటికే నిల్చున్న ప్రయాణీకులున్నారు. బస్ వచ్చి రాగానే ఆగీ ఆగగానే జనమంతా ఒకేసారి త్రోసుకో సాగారు. పార్వతికి ఆ పరిస్థితి చూస్తుంటే ఎక్కలేం అనిపించింది. సుబ్బారావ్ పార్వతి ఎక్కుతుందో లేదో చూడకోకుండానే త్రోసుకొని ఎక్కే ప్రయత్నంలో వున్నాడు పార్వతి ఎలాగో ధైర్యంగా "ఏమండీ" అన్నది.

ఏమిటన్నట్లు వెనక్కు తిరిగి చూశాడు

"నిలబడలేను. ఇంటికి వెళ్దాం. రేపు ప్రొద్దుట బస్సుకే వెళ్ళవచ్చు"—ఆమె అర్థిస్తున్న రీతిలో అడిగింది.

"నోరు మూసుకొని ఎక్కు" ఉరిమాడు సుబ్బారావు. కండక్టరు అది చివరి బస్సు కావటాన అందరికి టిక్కట్లు ఇస్తున్నాడు. కాదనకండా. టిక్కట్లు తీసుకున్నవారు ఒక్క అడుగు కూడ ముందుకు వేయకుండా అక్కడి కక్కడే నిలబడిపోతున్నారు. కండక్టరు సర్దే ప్రయత్నం ఏమీ చేయటం లేదు. ప్రయాణీకులు అలాగేవుండిపోయారు. సుబ్బారావు టిక్కెట్లు తీసుకున్నాడు. ఒకసారి పార్వతివైపు చూశాడు అంతే.

మాటకారియైన సుబ్బారావు చొరవగా ఒక సీటు దగ్గరకు వెళ్ళి అరటిక్కెట్టు పిల్లడ్ని వడిలో కూర్చోబెట్టుకొని అక్కడ చోటుచేసుకొని కూర్చున్నాడు.

పదవక్లాసు వరకు చదువుకొన్నపార్వతికి కొన్ని రూల్సు తెలుసు. స్త్రీలకు కేటాయించబడిన సీట్లలో కూడ మగవాళ్ళే కూర్చున్నారు. కేవలం మూడు సీట్లలోనే ఆడవాళ్లు కూర్చున్నారు. అందులో ఒక సీట్లో కిటికీ ప్రక్కనే ఒక యువకుడు అతని ప్రక్క అతని భార్య కామోసు ఓ స్త్రీ కూర్చుని వున్నది. ఆవిడ ప్రక్కనే మరో ఆవిడ కూర్చున్నది. ఆ భార్యా భర్తలకి ఇంటి వద్ద ప్రేమించుకునేందుకు ఖాళీ లేదేమో బస్‌లో ప్రేమాయణం మొదలెట్టారు. ఆ అమ్మాయి అతడి భుజం మీద పడుకున్నది. అతను ఆ అమ్మాయి చెవిలో గుస గుస లాడటం. ఆవిడ నవ్వటం. పార్వతి మరో రెండు సీట్ల కేసి చూసింది. ఒక దాన్లో పాపం ఎవరో సహృదయులైన ఆడవారు జరిగి నాలుగో ఆవిడకు చోటిచ్చారు. ఫ్రంట్ సీట్లో ఉన్న వాళ్ళనెలాగో అడిగింది పార్వతి. "ఏమండీ కొంచెం సర్దుకోరూ" ఆమె కండ్లల్లో నీళ్ల నిండుకొస్తున్నాయి.

ఆ సీట్లో ఇద్దరుఅమ్మాయిలు స్టూడెంట్లు. వాళ్ళేదో తీవ్రంగా చర్చించుకుంటున్నారు ఆ రోజే విడుదలైన సినిమా గురించి. మరో స్త్రీ విశ్రాంతిగా ఒరిగి కూర్చున్నది. ఎక్కడ సీట్ ఇవ్వవలసి వస్తుందోనని.

"ఇది ముగ్గురు కూర్చునే సీటే" అన్నది పైగా.

"తెలుసు తల్లీ! జాలి దయ అలాటివి ఉంటే ఇవ్వవచ్చునని" అనుకున్నది పార్వతి మనసులో ఇక తమ ఊరికి వెళ్ళే


WITH THE BEST COMPLIMENTS FROM

**FLUSHING CARPET CENTER**

36-51 MAIN STREET, FLUSHING, N.Y.

Monday-Friday 9:30 A.M.-9:00 P.M.
Saturday 9:30 A.M.-6:00 P.M., Sunday 11 A.M.-5:00 P.M.

**353-5000**

FROM STORE TO FLOOR IN JUST ONE DAY

**On Sale**

OVER 50,000 SQ. YDS. IN STOCK

INCLUDING 1984 STYLES AND COLORS SUCH AS • Bigelow • Downs • Cabin Craft • Lees • Mohawk • Masland • Etc.

S P E C I A L  S A L E  I T E M S  E V E R Y  W E E K

10% REDUCTION WHEN YOU BRING THIS AD

CALL: Mr. ALI REZWANI

వరకు సీటు దొరకదు. అని పైన రాడ్‌ని పట్టుకున్నది. కండక్టర్ టికెట్లు ఇవ్వ డంతో తన డ్యూటీ అయిందనుకున్నాడు. కనీసం "పైకి జరిగి సర్దుకొని నుంచోండి అని అయినా అనలేదు.

మన దేశంలోని రోడ్లు వాటి స్థితిగతులు అందరికీ తెలిసినవే కదా! ఒక్కొక్క కుదుపుకి పార్వతికి కడుపంతా కదిలినట్లవు తున్నది. అప్రయత్నంగా తన ముందున్న స్త్రీ వైపు చూసింది. పాపం ఆ స్త్రీ చేతిలో ఆరెన్నెల్ల పసికందున్నది. ఆతల్లి భయంతో బిక్క చచ్చిపోతున్నది పడిపోతానేమోనని జారిపోయే పిల్లాడ్ని ఒక చేత్తోనే చంకలో నుంచి జారకుండ ఎత్తుకున్నది. ఈ గందర గోళంలో ఆవిడ పైట జారింది. పాలతో నిండుగ వున్న స్తనాలు, జాకెట్టుకు లొంగక కొద్దిగ బయటకు కనబడు తున్నాయి. స్టూడెంటమ్మాయిలు ఆ దృశ్యం చూచి పడి పడి నవ్వుతున్నారు. అదేదో విచిత్రమైనట్లు మళ్ళీ మళ్ళీ చూసి మరీ ఆనందపడిపోతున్నారు.

పార్వతికి చాలా జాలి వేసింది. ఆ స్త్రీ అవస్థ చూస్తుంటే.

"ఎక్కడ్నుంచి వస్తున్నావమ్మా" అన్నది ఆవిడ పైటని సరిచేస్తూ.

"చంటోడికి ఒంట్లో బాగులేదు తల్లీ! ఆసుపత్రికి తీసుకొచ్చినా. ఈ ఊర్లో మా తాత ఉంటే చూద్దామని పట్నం నుంచి ఈడ దిగా. బస్సు ఇప్పటికి దొరికినాది."

చంటోడికి బాగోలేదని విన్నా కూడ సీట్ల లోని అమ్మాయిలు కాని. ఈవైపు సీట్లలో అబ్బాయిలు కాని ఎవరూ లేచి ఈవిడ్ని కూచోమనలేదు.

బస్సు మరో ఊర్లో ఆగింది. ఆబోతు లాంటి మనిషి బస్సెక్కాడు. కండక్టర్ చప్పున లేచి నిలుచుని "కూర్చోండి" అన్నాడు తన సీట్ చూపించి. ఆ వెనుక సీట్లో మరో ఒకడు లేచి నిలబడి "మీరి క్కడకు వచ్చి కూచోండి సుబ్బయ్య గారు" అని ఆ ఆబోతు లాటి వాడితో వచ్చిన చిన్న ఆబోతుని పిలిచాడు. పార్వతి ఆ ప్రక్క వారి మాటలవల్ల ఆ బస్సెక్కి నతను ఆ ప్రాంతపు ఎం.ఎల్.ఏ.గారి బావ మరిది అని తెలుసుకున్నది. 'అధికారం- హోదా వీటి ముందు మానవత్వం తల వంచవలసిందేనా?' అని మనసులో ప్రశ్నించుకొని తన భర్తవైపు చూచింది. అతను సిగరెట్ కాలుస్తున్నాడు. బాగా విశా లంగా కూర్చున్నాడు. అతని ప్రక్కన కూర్చున్నతను బాగా ముసలివాడు. సుబ్బా రావుకి భార్య పట్ల ఏ మాత్రం ప్రేమాభి మానాలున్నా తాను లేచి అక్కడ ఆవిడ్ని కూర్చోమనాలి.

కాని సుబ్బారావు ఆడదాన్ని మనిషిగా గుర్తించని మగవాళ్ళ జాబితాలోకి వస్తాడు. కాబట్టి ఇక్కడ ఆ ఆశకు చోటు లేదు.

కాని సుబ్బారావు కూర్చున్న ముందు సీట్లో అతను తన సీటు భార్యకు ఇచ్చి కూర్చోబెట్టి తాను నిలబడ్డాడు. పైగాపరాయి మగవాడి పక్కన కూర్చున్నందుకుసంకోచ పడుతున్న ఆమెతో మధ్య మధ్యలో అతను "శారదా సరిగ్గా కూర్చో. పడిపోతావ్" అని ఆప్యాయంగా హెచ్చరిస్తున్నాడు. అది చూచిన పార్వతి 'పూజకొద్దీ పురుషుడు'అని తప్ప మరేం అనుకోలేకపోయింది.

మరో ఊర్లో బస్ ఆగింది. దిగినవారు దిగుతున్నారు దిగేవాళ్ళుదిగకముందేఎక్కే వారు బస్ ఎక్కటానికి ఆరాటపడుతున్నారు అదొక చిన్న సైజు రణరంగమయింది. ఇపుడు కూడ పార్వతికి కూర్చోటానికి అవకాశం దొరకలేదు. బస్ బయలుదేరింది. రివ్వుమని గాలి వీచింది. నిలబడేందుకు ఆసరా కోసం పార్వతి రాడ్ పట్టుకున్నది. పైట గట్టిగా బిగించి లేకపోవ టంతో. సిల్కుచీరె కావటాన జారింది గబుక్కున పార్వతికి. ఇది సుబ్బారావ్ చూస్తే తనను చంపేస్తాడని గుర్తు వచ్చి పైట ఓ చేత్తో నేసుకున్నది. మరో చేత్తో నడుం చుట్టు బిగించింది. ఆ తొందర పాటులో రెండు చేతులూ రాడ్‌ని వదలడం. అపుడే బస్‌కి సడన్‌బ్రేక్ వేయడం పార్వతి ముందుకి తూలి పడటం అన్నీ నిముషంలో జరిగాయ్. "అయ్యో అయ్యో" అన్నారు అంతా. సుబ్బారావ్ లేచి వచ్చాడు విసురుగా. జబ్బ పట్టుకొని పైకి లేపుతూ. "పైట జారిన సంగతి కూడ తెలినంత మత్తులో ఉన్నావా. లేకుంటే నీ పొంగు చూడమని ప్రదర్శనా" అని చెవిలో పోరాడాడు.

తాను పడగానే "దెబ్బ తగిలిందా"అని అడగవలసిన మగడు అడిగిన ఈ ప్రశ్న లతో పార్వతికి తల తిరిగినట్లంది "దెబ్బ తగిలిందామ్మా" అన్నది ఒక్క డ్రైవర్ మాత్రమే. "లేదు" అన్నది పార్వతి. లేచి సరిగా నిలబడింది. కూర్చున్న స్త్రీలు తాము లేవవలసి వస్తుందన్న భయంతో "తూలి పడింది లెండి దెబ్బ తగల్లేదు" అన్నారు. ఆహా, స్వార్ధమా ఏమి నీ శక్తి! సుబ్బారావు యధాప్రకారం సీటు ఆక్రమించాడు ఆ ప్రక్క స్టేజిలోనే బస్ ఆగటం జనమంతా దిగటం జరిగింది. పార్వతి ఆ చీకట్లో సుబ్బారావు వెంటనే నడుస్తున్నది. సుబ్బా రావ్ ఇంటికి వెళ్ళేనంత సేపు తిడుతూనే ఉన్నాడు. వచ్చీ రాని ఇంగ్లీషులో, "రాస్కెల్ పొగరు. స్టయిలుగా నిలబ డింది. పైట జార్చి ఎగ్జిబిషన్ పెట్టింది. కూర్చుంటే కనబడదుగా బస్‌లోని ఎదవ లందరికి. అందుకని నిలబడి నాటకం ఆడింది"

పార్వతి ఆ మాటలు విన్నా వినబడ నట్లే నడుస్తున్నది. అతనితో వాదించి లాభం లేదని తెలుసు. కాని అదే సమ యంలో ఆమె ఆలోచిస్తున్నది. తెలీని ఎన్నో విషయాల గురించి. "మన ఆంధ్ర దేశంలో మా ఊరి బస్సేనా ఇలా ఉండేది? మిగతా ఊళ్ళలో స్థితి కూడా ఇంతేనా? మన రాష్ట్రంలో నేనా స్త్రీలు-అనారోగ్యంతో బాధపడుతున్న ఆడవాళ్ళు పిల్లల్ని ఎత్తు కుని నిలబడి వున్నా దర్జాగా ఆరో గ్యంగావున్నా యువకులైన మగవాళ్ళు కూర్చునేది? నా భర్తేనా భార్యని ఇలా చూసేది?" మిగతా అన్నింటికి సమాధానం తెలీక పోయినా చిట్టచివరి ప్రశ్నకు మాత్రం జవాబు తెలుసు పార్వతికి.

"నడు గబగబ ఎదవ స్టైలు. "నడెహే" గేదె నడిలించేటప్పుడు, ఎడ్ల బండిని తోలే టప్పుడు భర్త అలా అనటం పార్వతికి తెలిసిన విషయమే.

"నడేహే. దీని సిగ దరగ."

అంటే తాను ఆ పశువులకంటె అతని దృష్టిలో ఎక్కువ కాదన్న మాట!

ఇంటికి సమీపించారు. సుబ్బారావు తల్లి ఆదరంగానే ఆహ్వానించింది.

భోజనాలయిన తర్వాత పడుకోబోయే ముందు టైము చూసింది పార్వతి. పద కొండు గంటలయింది. సుబ్బారావు అలిగి పార్వతితో పలక్కుండా పడుకున్నాడు. అయినా పార్వతి తనకేం భయం లేదన్నట్లు తనకో తోడు రాబోతున్నట్లు పొట్ట మీద ప్రేమగా చెయ్యివేసి నిమురుకున్నది. అలాగే తృప్తిగా నిద్రపోయింది.

రెండు గంటలవుతున్నది. చుట్టూ చీకటి పార్వతికి భరించలేని కడుపు నొప్పి. భరించ లేక "అమ్మా"అని ఏడుస్తున్నది. కడుపులో ఏదో కదులుతున్నది. "ఏవిటి?" సుబ్బా రావు నిర్దయపూరితమైన ప్రశ్న.

"ఇందాక బస్‌లో పడినపుడు పొట్టలో ఏదో దెబ్బ తగిలినట్లనిపించింది. ఇప్పుడు బాగా నొప్పి".

తెల్లవారేలోగా – పార్వతి ఏ తోడును చూచుకొని తృప్తిగా బతికాలనుకున్నదో ఆ తోడు, ఆ అసంపూర్ణ ఆకారం, రక్తపు ముద్దలా దర్శనమిచ్చింది. మంచం మీద పడుకున్న పార్వతి నిర్లిప్తంగా పైకి చూస్తు న్నది. అత్త గొంతు వినపడుతున్నది "దరిద్రపుది. రాకరాక వచ్చిన కడుపు నిలవలేదు. పాడు మొహంది"అంటోంది.

(ఆంధ్ర జ్యోతి, శ్రీపురాణం సుబ్రహ్మణ్య శర్మ గారికి కృతజ్ఞతలతో)




## హత్యయే జీవము

ఒక డిటెక్టివ్ రచయిత రాసి పంపిన నవలను తిప్పి పంపుతూ, ఎడిటర్ దానితో ఒక ఉత్తరం కూడా జత చేశాడు. దాని సారాంశం యిది."మీ నవలలో చాలినన్ని హత్యలు లేవు, హత్యలే కదా నవలకు జీవం పోసేది...."


HOME VIEWING HAPPINESS FROM

Hvi

Home Video (India) Pvt. Ltd.

FOR BEST QUALITY ORIGINAL

VIDEO CASSETTES

OF HINDI & REGIONAL FILMS

Sole Distributors for
North America:
N. SETHIA (N.Y.), INC.
310 Madison Av. Suite 704
New York, NY 10017.
(212) 557-1114/1115

01BAS1284

## ఏమో! ఎక్కడో!!

నింగిలో చందమామ వెలిగే
తన్వంగి రూపు నా మదిలో మెరిసే
ఎవరనీ ఎవరనీ తలపు ఊగిసలాడే
రమ్మనీ రమ్మనీ పలుకు తొందర జేసే //నింగి//

జాజిమల్లె నీ దలలో వేచియుందును
నీ అడుగుల సవ్వడికై కాచుకొందును
హృదిలోన పూల పరుపు పరచియుందును
నీ ప్రణయపు గీతికతే పాడుకొందును //నింగి//

ముంగురుల నీడలు నీ చెక్కిలిలో మూడనీ
చిరునగవుల వెలుగులు నా పెదవులలో దాచనీ
మత్తెతీగ సొగసులు నీ తనువులోన వెతకనీ
అనుభవంపు ఝురులలో నా యెదయే నిండనీ //నింగి//

ఏ కొమ్మల వెనుకన దాగియున్నావో
ఏ రెమ్మల నడుమున విరిసియున్నావో
ఏ తోటల వీధులలో పెరుగుతున్నావో
కలవో లేవో యని మది కలతలు పోయే //నింగి//

(ఆ వయసులో, ఆ నాడు, ఆ సాయంకాలం,
ఆబిడ్స్‌రోడ్డు విహారాలలో, ఆద్యంతాలన్నీ
అందంగా, ఆనందంగా కనబడే ఆ రోజుల్లో
అనాలోచితంగా ఉమరిన భావనారీతి)

— కిదాంబి రఘునాథ్ —

అన్నిటినీ జయించేది ప్రేమ ఒక్కటే

LOVE IS THE ONLY ONE THAT WINS ALL

## LIFE

BY KVR

The biggest mistake you can make, is to believe that you are working for someone else!

Pros are people who do jobs well even when they don't like it. (Pros stand for 'Professionals' in any field !)

Next to surviving an earthquake, nothing is quite so satisfying as getting a refund on your incometax!

Success is not how far you have got, but the distance you have travelled from where you have started.

Whe you save for a long time to buy something, then find you can't affor[d] it -- that's inflation !

See no evil, speak no evil, hear no evil; and you will be going to Walt Disney movies for the rest of your life !

It is more blessed to give than to receive. Just ask Internal Revenue !

A penny saved, is a penny you didn't report to Internal Revenue !

Money can not buy happiness; but did you every try to buy anything without it ?


# DOCTORS & DENTISTS

ALWAYS WANTED TO OWN A COMPUTER TO MANAGE YOUR PRACTICE!

OUR MEDIPAX IS THE ANSWER, AT AN AFFORDABLE PRICE TO DO

* PATIENT BILLING, INSURANCE CLAIMS & CROSS-BILLING
* DAILY, MONTHLY & YEAR-TO-DATE FINANCIAL REPORTS
* STATISTICAL REPORTS BY PROCEDURES & DIAGNOSTICS
* AGING OF PATIENT BALANCES & A LOT LOT LOT MORE!!!

AT THE TOUCH OF A FINGER AND IS AS EASY AS "ABC" TO USE.

OR CUSTOMIZE MEDIPAX TO SUIT YOUR PRACTICE & SPECIALITY

WE GUARANTEE ON SITE SERVICE FOR OUR SOFTWARE.

MEDIPAX SOFTWARE RUNS ON THE POPULAR IBM MICRO COMPUTERS

FOR A FREE DEMONSTRATION AT YOUR PREMISES

CALL

201-287-3163 201-561-5491 201-787-6318

# MICROPAX INC.,

101 RODAK CIRCLE, EDISON, NJ 08817

03845 0285

# ఫ్రెండ్సు "సర్కిల్"

పుస్తకం పరహస్తం గతంగతః అన్నారు పెద్దలు.

గెజిటెడ్ ఆఫీసర్ను కాలనీలో ఆరే ఆరు ఫ్లాట్స్ వున్నాయి అందంగా.

ఆఫీసులో పొజిషన్ల మాట ఎలా వున్నా ఇంటి దగ్గర, ఇంటిని తీర్చిదిద్దడంలోనూ, అతిధుల్ని ఆహ్వానించడంలోనూ, కబుర్లు చెప్పడంలోనూ ఆధిక్యతను నిరూపించుకునేందుకు ప్రతి ఇల్లాలూ ప్రయత్నిస్తోందనడం పచ్చి నిజం.

ఇది ఇలా వుండగా నంబర్ వన్ ఫ్లాట్‌లో వున్న ఎల్లెన్ మణ్యం శ్రీమతి 'మిసెస్ మణ్యం' మాట్లాడుతూ మాట్లాడుతూ 'మిస్టర్ మణ్యం చవకరకం పుస్తకాలు చదవరండీ. చూశారా ఈ రెండు వందల పేజీలున్న ఇంగ్లీషు నవల ప్రఖ్యాత రచయిత హైలీది. ఫారిన్ పేపరు.... సాహిత్యమంటే చెవికోసుకుంటారాయన.' అందోలేదో 'మా మిస్టర్ షా కూడా అంతేనండీ. రోజుకో పుస్తకం చదివేస్తారు. ప్రతి ఆదివారం కొత్త ఇంగ్లీషు నవల కొంటారు. డిటెక్టివ్స్, పొయిట్రీ ... ఒహ్ టేమిటి. ఎలాగూ మాటొచ్చింది కాబట్టి అడుగుతున్నాను. అదివ్వండి. చదివి మళ్ళీ ఇచ్చేస్తాను. షా గారు కూడా నిముషాల్లో చదివేస్తారు" అంది మిసెస్ షా.

మర్నాడు మళ్ళీ కలుసుకున్నప్పుడు మిసెస్ మణ్యం "ఎలా వుందన్నారు మీ షా గారు."

"మార్వలెస్. హైథాట్‌లోవుందన్నారు. నా మట్టుకు నేను బిగపట్టి చదివేశాను" నిజానికి మిష్టర్ & మిసెస్ షా ఎవరూ చదవలేదు.

ఇలా ఎవరూ చదవకుండానే తక్కిన నాలుగు ఫ్లాట్సూ తిరిగేసింది పుస్తకం.

*  *  *

ఆఫీసులో ఆఫీసర్ల టాక్ ప్రారంభమైంది

"మా మిసెస్ ఎలా సంపాదించిందో నోయ్. బ్రహ్మాండమైన నవల హైలీది".

"ఓసారియ్యండి చదివి ఇచ్చేస్తాను" అని తెచ్చి రేక్‌లో పెట్టి తాళం బిగించేడు ఎల్లెస్ మణ్యం.

ఆ సంగతి మిస్టర్ మణ్యం మిసెస్‌తో చెప్పలేదు. మిసెస్ మణ్యం మిసెస్ 'షా' ని పుస్తకం గురించి అడిగితే బాగుందదని వూరుకుంది. కొంతమంది గంటలో చదివేస్తారు. కొంతమంది నెలలు చదువుతారు. అదీ ఆమె ఆలోచన!

ఇలా ఎవరు ఎవర్ని పుస్తకం గురించి అడిగితే కథ ఎక్కడ అడుగుతారో అని ఎవరూ ఎవర్ని పుస్తకం అడగలేదు!

చేరాల్సిన గూట్లోకి మాత్రం పుస్తకం చేరడం అరుదైన సంఘటనగా మిగిలిపోయింది ఎల్లెస్ మణ్యానికి!

—గుడిమెట గోపాలకృష్ణ

(ఆంధ్రజ్యోతి [illegible] సౌజన్యంతో


(212) 565-6516

OPEN 7 DAYS

ALI APPLIANCES, INC.

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

018451284



Happy New Year
Compliments of

Burra International, Inc.
Investment • Marketing • Consulting

7 West 18 Street
New York, NY. 10011

028450185



CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 212-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE
VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

# OLYMPIC GAMES

Olympic games, the world's foremost amateur sports competition, started as a single day, single event (footrace over the length of the stadium) in 776 BC at Olympia, Greece. Thereafter the games were held at intervals and the number of events have increased over years with discuss throw, the javelin throw, the broad jump,boxing, wrestling, pentathlon etc until 393 AD, when they were abolished by the Roman Emperor, Theodosius I after Gre Greece lost its independence. Winners became national heroes. This sort of competitive games and sports in archery, sword fighting, wrestling etc is known to have occured in several cities amongst various kingdoms in India too, but nothing of the scale of Olympia competitions and dating back to that time is not recorded in Indian history.

Modern day Olympic games were revived in 1896 with Athens, Greece as host largely due to efforts of Baron Pierre de Coubertin of France. He was an educator who believed that atheletic competition between countries would help improve world relations. In 1894 he organised an International Congress in Paris, which agreed to hold the Olympic games every four years. Now there is a separate Olympic Committee, elected by representatives of various countries, which will take all the responsibility from beginning to end of the events. The Olympic games are numbered by Roman numericals., by tradition (thus Los Angeles Olympic games are XXIII rd, not 23rd) and the Olympic Committee always 'gives' to a city (like a mayor or a special committee of the City) to conduct the games but not to country. Seoul is going to conduct XXIVth in 1988 and Delhi is trying to get the XXVth in 1992. There were no VIth, XIIth and XIIIth games in 1916,1940, and 1944 respectively due to World Wars and consequent insecurity for players. The International Olympic Committee has headquarters in Lausanne, Switz.

The Games were held in Paris in 1900; in St louis (USA) in 1904; In 1906 there were Intercalculated Games at Athens to mark the first 10 year period of the games; No Olympic number was given; in 1908, the Games were in London -first time the Marathon race was introduced as Queen Alexandria wanted some race to start from her house (Windsor Castle) so that her grand children could see a race (new) from Windsor Castle to the Olympic Stadium a distance of about 26 miles and 650 yds. Stockholm had the Games in 1912; Antwerp had the Games in 1920, and the Olympic Flag was created. In 1924, Again Paris was the host city. The Games were in Amsterdam in 1928, when women participated for the first time. Los Angeles conducted the Games in 1932; while Berlin (in 1936) is proud to have the first Olympic Torch relay started. London had the Games for the second time in 1948, while Helsinki conducted the Games in 1952. Thereafter Melbourne (Australia) in 1956; Rome the Eternal City in 1960; Tokyo in 1964; Mexico City in 1968; 1972 Munich; 1976 Montreal, 1980 Moscow and 1984 Los Angeles. The number of countries participating have increase and so too boycotting on political basis.

The Winter Olympic games were started in 1924 at Chamonix, France and these Games also take place every 4 years.

OLYMPIC CREED : "The most important thing in the Olympic Games is not to win but to take part, just as the most important thing in life is not the triumph but the struggle. The essential thing is not to have conquered but to have fought well".
Olympic Motto : "Citius, Altius, Fortius" originally meaning "faster,higher, braver", but currently "swifter,higher and stronger" is accepted.
Olympic Rings : Colors (one of which appears on every national flag) of interlocking circles : black, blue, red, green and yellow. The five rings represent the five continents.

(Continued on P. 15.)

OLYMPICS (continued)

Each participating country can enter as many as 3 competitors (4 in winter Olympics) in any event. During the colorful opening ceremonies, each country will be lead by one leader holding the national flag and he will take the Olympic oath on behalf of his country's representatives. Recently, Taiwan (Nationalistic China) carried Olympic flag in place their country's flag. In the March Past, the host team will be the last. All the participating players must be citizens of the country they represent and they must certify on oath that they are amateurs.

Olympic Oath: Will be administered by a member from the host team; and is "In the name of all competitors, I promise that we will take part in these Olympic Games, respecting and abiding by the rules which govern them, in the true pursuit of sportsmanship, for the glory of sport and the honor of our teams".
Olympic record is one which is set at the Olympics; while World record is one which is set anywhere in the world under supervision of international judges. In any event, (like 100 yds dash for example) these two records can be held by two different people at different times.

Nadia Comanecci, a 14 year old girl from Rumania won a perfect 'ten out of ten' in seven gymnastic events in 1980. Mike Spitz of USA has won the maximum no. (8) number of gold medals in swimming (maximum no. in any event) in 1972. New records are set up every time the Games are conducted.

---

DO YOU KNOW
that the ancient Romans were the first ones to introduce the traffic system- one way, two way, highways etc ! It appears, all the 'rulers' (i.e., the senators etc) were in the center of the town, surrounded by a circular road, which gives off different smaller roads. However there were 3 main roads which went beyond the limits of the city, and naturally anyone who gets on to this road will go to Rome - hence the adage "All roads lead to Rome" !

• 3 LOCATIONS • CALL FOR HOURS

AMERICA INDIA TRADERS INC.
INDIAN GROCERIES

ISELIN
HOURS
MON.-FRI. . 3:30-8
SATURDAY . . 11-5
SUNDAY . . . . 11-5

WE CARRY SHAMIANA SWEETS FOR PARTIES!

Sign Of AIT Quality Products

NEWARK
799 SANFORD AVE.
NEWARK, N.J. 07106
(201) 374-7878

NEW YORK
139 DIVISION ST.
OFF CANAL STREET
NEW YORK, N.Y. 10002
(212) 349-6378

ISELIN
1355 OKATREE RD.
ISELIN, N.J. 08830
(201) 283-2142

038450285

ON NOVEMBER 3, 1984
at 3:00 P.M.
నవంబరు 3, 1984
మధ్యాహ్నం 3 గంటలకు
శనివారం Saturday

# The Telugu Fine Arts Society, Inc.
(A Not for Profit Corporation)

CONACKAMACK MIDDLE SCHOOL, WITHERSPOON RD.
PISCATAWAY, N.J.

## తెలుగు కళాసమితి

నవరస భరితముగా సమర్పించు

## రుధిరోద్గారి దీపావళి మహోత్సవము

కార్యక్రమము: 1. "చిత్రకళా ప్రదర్శనము" – The Art Show – Open to all
(For details of participation and entry form, please see Page 9.)

2. ముఖ్యాతిథులు: కళాప్రపూర్ణ డా. బాలాంత్రపు రజనీకాంతరావు గారు
Chief Guest: Kalaprapoorna Dr. Balantrapu Rajanikanta Rao
(Producer Emeritus, All India Radio, Dooradarshan. Poet, scholar, scholar)
Will speak on "Evolution of Music & Telugu Musicians". Will also recite his ever popular lyrics and cinema songs with live accompaniment.
('రజని' గారి పరిచయం – 5 వ పేజీలో చూడండి – LIFE HISTORY ON PAGE 5)

3. Telugu Association of Youths ~ TAY HOUR

i. ప్రార్థన, Prayer
ii. పుష్పాంజలి, జతిస్వరం – శ్రీ వెంపటి చిన్న సత్యం శిష్యురాండ్రు, కూచిపూడి
Pushpanjali, Jathiswaram – Disciples of Sri Vempati Chinna Satyam – Kuchipudi
iii. వీణావాదన – Veena Recital
iv. పాటలు – Songs. v వాద్యసంగీతం – Instrumental Music
vi. దీపావళి ప్రాశస్త్యము – Deepavali Significance – Talk

4. నాటిక – చిన్నపిల్లలచే.
Play – Kids under 12

మరియు విందుభోజనము
And Dinner

**Donation:** Members (Adults) $4, Non-Member (Adults) $5.
Children: 10-18 years and Students $2
children 9 and under free

**Directions:** On 287 North: Take South Randolphville Road Exit – After ramp – make right – At the light make left on New Brunswick Road – After 3/4 mile it becomes Hoes Lane – Make a right on to Park Avenue between Metuchen Savings Bank and YMCA – First Right on to Witherspoon Road – Find school on your right.

ON 287 South: Take Possumtown Road Exit – After ramp right – At light make a left on to Centennial avenue – At next light make a right on to Hoes Lane – At 5th or 6th light make a right on to Park Avenue (Between Metuchen Savings bank & YMCA) – 1st Right on to Witherspoon Road – 1/8 Mile school on your right.

From New York: Verrazano bridge to Rte 278 to Rt 440 South to outerbridge crossing to Rte 287 North or Lincoln or Holland tunnel to New Jersey Turnpike to Exit 10 to Rte 287 North — Garden state Parkway South to Exit 130 (Rte 1 South to Rte 287 North) – Garden state Parkway North to Rte 287 North.

---

This is the first time that our youth are enthusiastically organizing a program of their own. Please attend and encourage them. This is the only way to sustain our culture and language. Please tell your friends to participate in our activities. Your suggestions are most welcome. PARTICIPATE IN ART SHOW – DETAILS ON P.9.